## అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం




# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు కోసం ఆన్‌లైన్ సర్వే




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 108 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 15 ఏప్రిల్ 2026


## దేశానికి గాంధీ, అంబేడ్కర్
# రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని మిగతా2లో...

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో
# మహిళా రిజర్వేషన్లు

● చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం ● దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మిగతా2లో...

## బీహార్ నూతన సీఎంగా
# సమ్రాట్ చౌధరీ

- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్‌కుమార్ రిజైన్




## ఎపి పోలీస్ శాఖ
# కీలక నిర్ణయం

- పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు
- జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి




## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న
# ప్రజాప్రభుత్వం

● దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ ● రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ● అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ● విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న మిగతా2లో...

## పదేళ్ల దుర్మార్గ పాలనలో
# లక్షల దోపిడీ

● కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి ● కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు ● కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్




**ఖమ్మం,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ మిగతా2లో...

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం
# ఘనత కెసిఆర్‌దే

- గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. మిగతా2లో...



## పశ్చిమాసియాలో
# ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్–అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా మిగతా2లో...

## ప్రజలను బంట్రోతుగా
# చూస్తున్నారా?

● లక్ష్మణ్ వలసపోయారని విమర్శలా ● ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా..? ● రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యా ఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

మిగతా2లో...

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతు న్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తు న్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

**పాట్నా,14 (పిసిడబ్ల్యూ న్యూస్):**బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా పాలన సాగిస్తున్న సీఎం నితీశ్‌కుమార్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నితీశ్ రాజ్యసభకు వెళ్లడంతో ముఖ్యమంత్రి రేసులో సమ్రాట్ చౌధరీ పేరు ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా , బీజేపీ సీనియర్ నేత మంగళ్‌పాండే తదితరులు సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించడంతో పార్టీ ఎమ్మెల్యేలు ఆయనను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో చౌధరీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రముఖ ఓబీసీ నేత అయిన సమ్రాట్ చౌధరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి బీజేపీ నేతగా ఆయన నిలువనున్నారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. 2017లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు కోసం ఆన్‌లైన్ సర్వే

## ● ఆన్‌లైన్ సర్వే
## ప్రారంభించిన విశ్వ జంపాల



**గార్ల,ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** మున్నేరు పాలేరు లింకు కెనాల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం గార్ల మండల కేంద్రంలో చేపట్టిన స్ట్రా పోల్ ఇంటర్నేషనల్ ఆన్ లైన్ సర్వేను తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే తేది. 14.04.2026 నుండి తేది. 30.04.2026 వరకు కొనసాగుతుందని విశ్వ తెలిపారు. మన నీరు - మన భూమి మన హక్కు- మన మున్నేరు అని మున్నేరును కాపాడుకోవాలని మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని మున్నేరు బిడ్డలకు అండగా నిలవాలని విశ్వ జంపాల విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా మన సాగునీటి కలలను సాకారం చేయాల్సిన పాలకులు, నేడు మన నోటి కాడి కూడును లాగేస్తూ, 'మున్నేరు పాలేరు లింక్ కెనాల్' (జీవో నంబర్ 98 తేది.17.05.2026) పేరుతో మున్నేరు నీళ్ళను పాలేరుకు తరలించడానికి ప్రయత్నిస్తూ మున్నేరు జల దోపిడీకి తెరలేపారు. మన భూములను నాశనం చేస్తూ, మన నీటిని తరలిస్తూ, రాజ్యాంగం కల్పించిన పెసా (గ్రాజుబాా) చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. లింక్ కెనాల్ రద్దు చేయాలి- మున్నేరు రిజర్వాయర్ నిర్మించాలి! మున్నేరు పరీవాహక ప్రాంతంలోని 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు త్రాగు నీరు అందించాలి. ప్రజాభిప్రాయం లేని లింకు కెనాల్ నేటి పాలకుల స్వార్థానికి సాక్ష్యం! ఈ అన్యాయాన్ని ఎదిరిద్దాం.. మన హక్కులను కాపాడుకుందాం! మున్నేరు తీరాన జన హోరు జాతరై మున్నేరు పోరు కేరటమై గర్జించండీ నయవంచక పాలకులను ఎదిరించి మున్నేరును కాపాడుకుందాం! కదలండీ, కదిలించండి ఆయన పిలుపునిచ్చారు. నేటి పాలకుల స్వార్థానికి పుట్టిన "మున్నేరు పాలేరు లింక్ కెనాల్" రద్దు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆన్ లైన్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, రైతు కూలీలు, విద్యావంతులు, మేధావులు, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ సర్వేలో పాల్గొని ఈ సర్వే లింక్ క్లిక్ చేసి మీ పేరు నమోదు చేసుకొని "అవును" అని పేర్కొంటూ మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దు చేయాలని మీ అభిప్రాయాన్ని నమోదు చేసి మున్నేరు పోరాట బిడ్డలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు మున్నేరు జల సాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సామాజిక విశ్లేషకులు కందునూరు ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి








**పరకాల, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము, చరిత్ర మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ భారతరత్న మరియు రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని వాటిని కొనసాగించాలని, సామాజిక న్యాయము, ఆర్థిక సమానత్వం , విద్యాభివృద్ధి కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మరియు చరిత్ర విభాగము ఆదిపతి ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆడెపు రమేష్, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్ , డాక్టర్ భీమ్ రావు, డాక్టర్ టి కల్పన, బి. మహేంద్రరావు, డాక్టర్ జి పావని, డాక్టర్ కె. జగదీష్ బాబు, సమ్మయ్య, ఆర్. ఈశ్వరయ్య, , కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి సంజయ్ కుమార్, పవన్, అలేఖ్య మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూలేఅంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఈ నెల 11 నుండి 30 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు అధ్యక్షులు మడికొండ రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పూలేఅంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజానికి నిస్వార్థ సేవ చేసిన గొప్ప సంఘ సంస్కర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులని పేర్కొన్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిన్ననాటి నుండి అనేక కష్టాలు ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. వారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంక్షేమ వేదిక నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
## ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14(పిసిడబ్ల్యు న్యూస్):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరకాల ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్





**పరకాల, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** పరకాలలోని పరకాల మండలం లక్ష్మీ పురం గ్రామంలో మంగళపెల్లి రాజు ఆధ్వర్యంలో, పరకాల పట్టణంలో మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. మల్లేశం గౌడ్ మాట్లాడుతు అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు అని అన్నారు ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం అంబేద్కర్ మనకు ఇచ్చిన రా జ్యాంగం సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించడమే అని కొని యాడారు అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని మల్లేశం గౌడ్ అన్నారు

# సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ ఆశయాలు పాటించాలి: భాను



**పరకాల రూరల్, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ యువ నాయకుడు సిలువేరు భాను ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై బాబాసాహెబ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిలువేరు భాను మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రతి భారతీయునికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, విద్య వంటి విలువలను సమాజంలో బలపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక చైతన్యం కోసం ఎల్లప్పుడూ ముందుండే సిలువేరు భాను నాయకత్వం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. గ్రామ యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చి సామాజిక బాధ్యతను గుర్తు చేయడంలో ఆయన చేసిన ప్రయత్నం ప్రశంసనీయం అని పలువురు గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం అంతటా దేశభక్తి, సామాజిక సమానత్వం సందేశాలు ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా సిలువేరు భాను ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం కలిగించడం, సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించడం విశేషంగా నిలిచింది. చివరగా, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అని నిర్వాహకులు పేర్కొన్నారు.



# చింతపల్లి జిపిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**సిరోల్, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యు న్యూస్):** మండలం చింతపల్లి గ్రామ పంచాయితీ యందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి గ్రామ సర్పంచ్ ధీరావత్ వీరన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్ గౌడ్ ఉపసర్పంచ్ తేజావత్ భద్రు పంచాయతీ కార్యదర్శి లెనిన్ వార్డు మెంబర్ భూక్య కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరోల్ మండల జర్నలిస్టు లు మడ్డి వీరన్న, చల్ల వేణు,గ్రామ పెద్దలు చిర్రా వెంకటేష్ గంధసిరి మదర్ మండల వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది మల్లెపాక మహేష్ మడ్డి వీరభద్రం యమ గాని వెంకన్న భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కల్లూరులో ఘన స్వాగతం

### అధికారుల ఆత్మీయ అభినందనలు

### అభివృద్ధి అంశాలపై చర్చలు

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్





**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండలంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఏసీపీ వసుంధర యాదవ్ సంయుక్తంగా మంత్రివర్యులను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం తెలుపుతూ మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. మంత్రివర్యుల పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. మంత్రి రాకతో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై స్వాగత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## నడికూడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**నడికూడ, ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ మలహాల్ రావు, ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ సదానందం ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం నేతల పిలుపు నిచ్చారు. ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ సదానందం, సర్పంచ్ మలహాల్ రావు, ఎంపీడీవో రామకృష్ణ, వీరితో పాటు ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు. సంఘాల నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడాలి

### • సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి ఏప్రిల్ 14 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** అణగారిన వర్గాలకు రాజకీయ,ఆర్థిక స్వాతంత్రం పొందడానికి అంబేద్కర్ స్ఫూర్తి తో మొదట సామాజిక న్యాయం కోసం పోరాడాలనీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం సిపిఐ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా పూలమాల వేసి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ సంక్లిష్ఠను విశ్లేషించి అన్ని వర్గాల సంక్షేమం కోసం హక్కులను రాజ్యాంగం లో పొందుపర్చిన గొప్ప తాత్వికవేత్త అబేద్కర్ అని కొనియాడారు వివక్షత, అంటరానితనం, దళిత వర్గాలపై దాడుల కొనసాగటం, భూములు ప్రభుత్వాలు లాక్కోవడంపై అణగారిన వర్గాలు సంఘటితంగా పోరాటాలు కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి తురక రమేష్, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కన్నే వెంకన్న బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, బొల్లం అనిల్, జిన్నా, ఉదయ్, కాట్యాల క్రిష్ణ, అనిల్, వేణు,అరుణ్, సుమన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు చేయాలి... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి

### హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఘన సత్కారం





**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని నారాయణపురంలో గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డిని స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, జంగా నరసింహారెడ్డి, షేక్ ఖాసి కలిశారు. అనంతరం కల్లూరు మండలం చెన్నూరు రెవెన్యూ పరిధిలోని యజ్ఞ నారాయణపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కల్లూరు ప్రాంతాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, యువత తరఫున వినతిపత్రం సమర్పించారు. ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసే నేతగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవలను కొనియాడుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### • యువత ఆధ్వర్యంలో నిర్వహణ సర్పంచ్ ఉమాదేవి నివాళులు



**తల్లాడ, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో గొల్లగూడెం గ్రామ పంచాయతీ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమాదేవి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు తాము సర్పంచ్‌గా ఎన్నిక కావడం సాధ్యమైందని, ఆయన జయంతి వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మార్గదర్శకమని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇస్నేపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే చెందిన నాయకుడు కాదని, సమస్త ప్రజల కోసం పోరాడిన మహానేత అని తెలిపారు. ఆయనను ఒక జాతికో, కులానికో పరిమితం చేయడం సరికాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కోడూరి వీరకృష్ణ, ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి, వార్డు సభ్యులు ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, బొగ్గుల కృష్ణవేణి, ఇస్నేపల్లి సుందరయ్య, ఇస్నేపల్లి వీరయ్య, ఇస్నేపల్లి సుందర్ రావు, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు ఇస్నేపల్లి అశోక్, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి సుధాకర్, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది నలగట్ల భాస్కరరావు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవన ప్రారంభోత్సవం: డాక్టర్ బి రమేష్

**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవన ప్రారంభోత్సవం నేడు బుధవారం ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులతో ప్రారంభం చేయబడుతుందని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ బి రమేష్ తెలిపారు. హాస్పిటల్ ప్రారంభ మహోత్సవమునకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు అని తెలిపారు. నేడు జరిగే హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## కరీంనగర్ షాహీన్ జూనియర్ కాలేజ్‌కు అద్భుత ఫలితాలు...







**కరీంనగర్,ఏప్రిల్14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ IPE ఫలితాల్లో కరీంనగర్‌లోని షాహీన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు. ఫీూజ విభాగంలో సనా మహీన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీఖూజ విభాగంలో ఇక్రా ఫాతిమా 991 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. అలాగే జోయా ఫలక్ (988), షారియా అఫ్రీన్ (986), హనియా ఫర్జీన్ (985), అదీబా మాహీన్ (985), జారా నిసార్ (984), సనూదియా (982) మంచి ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో సయ్యద్ అరీబ్ 470లో 466 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. షైఖ్ అనాస్ (465), సయ్యద్ జైద్ (462), ఉమయ్య తహ్మీద్ (461), ఖదీజా జర్రైన్ (437), సుమయ్య తఫ్రీన్ (436), సనుఫా ఫాతిమా (436), బరీరా అమీన్ (436), సుహానా అరీజ్ (481/500) ప్రతిభ చూపారు. కాలేజ్‌లో 100 శాతం ఫస్ట్ క్లాస్ ఫలితాలు నమోదయ్యాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూలజీ వంటి విషయాల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. 34 శాతం మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించడం ప్రత్యేకం. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వేసవిలో చల్లని సేవ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ

### • ప్రజల దాహార్తి తీర్చిన 19వ వార్డు కౌన్సిలర్ రాధా, వీరస్వామి దంపతులు





**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే సేవా కార్యక్రమాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని, 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా, వీరస్వామి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుతూ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరు నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది, స్థానిక ప్రజలకు ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చారు. మండుతున్న ఎండల్లో ప్రయాణం చేస్తున్న వారికి ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. సేవాభావంతో ముందుకు వచ్చిన కౌన్సిలర్ దంపతులను ప్రజలు ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల శ్రద్ధ చూపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. టీం సత్తుపల్లి తరఫున 19 వ వార్డ్ కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా,వీరస్వామి దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి సేవ చేయాలనే వారి నిబద్ధత మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకు భారీ విరాళం

### • భక్తి భావం చాటుకున్న

### మాజీ సర్పంచ్ - గోల్కొండ ఉమా సదానందం



**నడికూడ, ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించి, ప్రతిష్ఠించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి సహిత కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ ఉమా - సదానందం దంపతులు ఆలయ నిర్మాణ నిధికి రూ. 1,00,159/- భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గోల్కొండ ఉమా - సదానందం దంపతులు మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ అదృష్టమని, భగవంతుని కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే గోల్కొండ సదానందం దంపతుల సేవా గుణాన్ని గ్రామ ప్రజలు కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత B. R. Ambedkar జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా బండి బాబు వ్యవహరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ చేసిన సేవలను, ఆయన అందించిన గొప్ప సందేశాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో OBC మోర్చా జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు, దీజీవీ జిల్లా జనరల్ సెక్రటరీ కత్తి హరీష్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్న, ఎండిగ రాజు, కందునూరి కార్తీక్, బయ్యా రాజేందర్, గుంటుక సురేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతరత్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**● ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**





**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు కల్లూరు అంబేద్కర్ ప్రధాన సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సబ్ కలెక్టర్ అజయ్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి స్వాతంత్రం తెచ్చుకున్న భారతదేశానికి విధివిధానాలతో ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అద్భుతమైన రాజ్యాంగంను మన కొరకు రూపుదిద్దారని కొనియాడారు. సమ సమాజ స్థాపనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రామాణికంగా నిలిచిందన్నారు. దేశ ప్రజలకు మంచి చేయడానికి స్వేచ్ఛ ఇవ్వడానికి ఈ రాజ్యాంగాన్ని మనం అనుసరిస్తున్నామని అన్నారు. స్వాతంత్రానికి ముందు ఏర్పడిన కూల వర్గీకరణ ద్వారా జరుగుచున్న కులవివక్షతలు రూపుమాపాలన్న భారత రాజ్యాంగము ఏర్పాటు ఎంతో అవసరమైందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాట్లాడుతూ ఈరోజు ఈ విధమైన హోదాలో నేనున్నానంటే అది కేవలం ఆయన రాజ్యాంగం ద్వారా మనకు రావాల్సిన హక్కులు మనకు సంపాదించి పెట్టిన భాగ్యమని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సబ్ కలెక్టర్ అజయ్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, యాస నాగమణి శ్రీకాంత్, బీరవల్లి మాధవ్, దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఎంసీ మాజీ డైరెక్టర్ పెద్దబోయన శ్రీనివా సరావు, మాజీ ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జామియా ఇస్లామియా కరీంనగర్‌కు నూతన డైరెక్టర్ నియామకం





**కరీంనగర్,ఏప్రిల్14(పీసీడబ్ల్యూన్యూస్):** కరీంనగర్ నగరంలోని రేకుర్తి, షేఖా బీ కాలనీలో ఉన్న జామియా ఇస్లామియా సంస్థకు నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ మహమ్మద్ ఆరిఫ్ ఇర్ఫాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమానికి జామియా ప్రెసిడెంట్ జనాబ్ సోహైబ్ అహ్మద్ ఖాన్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రెసిడెంట్ జనాబ్ మహమ్మద్ ఖైరుద్దీన్, సెక్రటరీ సయ్యద్ జుబేర్ అహ్మద్, జాయింట్ సెక్రటరీ షేక్ ఇషాక్ అలీ, నాజిమ్-ఏ-జామియా మౌలానా యాసిర్ అహ్మద్ ఖాన్ ఫలాహీతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన నిర్వాహకులు, సంస్థ అభివృద్ధికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు అల్లాహ్ స్థిరత్వం (ఇస్తెకామత్) ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఇంటర్‌లో మెరిసిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు







**కరీంనగర్,ఏప్రిల్14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మైనారిటీ గురుకుల విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో విద్యార్థులను కలుసుకుని వారి విజయాన్ని ప్రశంసించారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో తంగళ్ళపల్లి, వేములవాడ ప్రాంతాలకు చెందిన మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యాలయాల విద్యార్థులు విశిష్ట మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఎలాంటి విజయాన్నైనా అందుకోవచ్చని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం బీపీసీ విభాగంలో ఎం. నందిని 977 మార్కులు, సుబియా తబస్సుం 969 మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో బుశ్రా కౌసర్ 985 మార్కులు, కే. నమిత 979 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంఎల్ టీ విభాగంలో సీహెచ్. మనోజ్, కే. నిరంజన్ తలో 488 మార్కులతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. బి. సుకుమార్ 481 మార్కులు సాధించారు. ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో ఎస్. ప్రణయ్ 491 మార్కులతో రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించగా, ఇ. రాహుల్ 490 మార్కులతో రెండో ర్యాంకు, డీ. రామ్ చరణ్ 488 మార్కులతో మూడో ర్యాంకు దక్కించుకున్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంఎల్ టీ విభాగంలో యు. హేమంత్ 982, ఎండీ శాదుల్ 973, ఎల్. మునీందర్ 967 మార్కులు సాధించగా, ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో ఎస్.కే. ఆదిల్ 977, జే. అభిషేక్ 959, పీ. రాజు 924 మార్కులతో రాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ. భారతి, ప్రిన్సిపాళ్లు ఉరుస ఫాతిమా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాగూర్ సినిమాను మైమరిపించిన వన్ హాస్పిటల్ వైద్యుల తీరు



**● వన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి ● మహిళ మృతి చెందినప్పటికి వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేశారు ● ఆసుపత్రి ఎం.డి మహేశ్ రెడ్డిపై మిగతా వైద్యులపై హత్య కేసు నమోదు చేయాలి ● వన్ హాస్పిటల్ అనుమతిని తక్షణమే రద్దు చేసి, ఆసుపత్రిని సీజ్ చేయాలి ● ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్ ● మహిళ మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు ● కేసు నమోదు చేసిన 2టౌన్ పోలీసులు..పోస్టు మార్టం పూర్తి**









**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో కోర్టు రోడ్డులో గల వన్ హాస్పిటల్ వైద్యుల తీరు రాగూర్ సినిమాను మైమర్పించింది. చనిపోయిన మహిళలకు వైద్యం అందిస్తున్నట్లు నటిస్తూ చికిత్స పేరుతో డబ్బులు వసూలు చేసే కార్యక్రమానికి వన్ హాస్పిటల్ యాజమాన్యం తెరలేపింది. వేములవాడ మండలం షాత్రాజూపల్లికి చెందిన సాహెబ్ బీ (60) గుండె సంబంధిత వ్యాధితో గత శుక్రవారం ఈనెల 10వ తేదీన నగరంలోని కోర్టు రోడ్డు లో గల వన్ ఆసుపత్రిలో చేరింది. యాంజియోగ్రామ్ నిర్వహించి అనంతరం వివిధ సాకుల పేరిట మంగళవారం ఆపరేషన్ చేశాక, తర్వాత మహిళ వైద్యం వికటించి సాహెబ్ బి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో క్రమేపి వన్ హాస్పిటల్ లో వైద్యం వికటిస్తూ చనిపోయే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని తక్షణమే ఈ ఆసుపత్రి అనుమతులను రద్దు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఆసుపత్రి ఎండి మహేష్ రెడ్డి తో పాటు ఈ ఆపరేషన్లో పాల్గొన్న వైద్యులందరిపై హత్య కేసు నమోదు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎంతమంది చనిపోతే ఈ ఆసుపత్రి గుర్తింపును అనుమతులను రద్దు చేస్తారని ప్రశ్నించారు గడచిన వారం రోజుల్లో ఇద్దరూ వేములవాడకు సంబంధించిన వాసులు వైద్యం కోసం వచ్చి చనిపోయినట్లు విమర్శించారు. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తూన్న ఆస్పత్రిని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన మృతదే హానికి వైద్యం చేస్తున్నట్లు నటిస్తూ చికిత్స పేరుతో కొంటె సాకులు చెబుతూ డబ్బులు వసూళ్ల పర్వానికి ఆసుపత్రి యాజమాన్యం తెరలేపిందని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న ఆసుపత్రి యాజమాన్యం ప్రాణాలు పోయాక కొందరు బ్రోకర్లను పెట్టుకొని బేరసారాలకు దిగుతోందని విమర్శించారు. కాగా మృతురాలి కుమారులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో సాహెబ్ బీ మృతి చెందిందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కుటుంబ సభ్యు ల దరఖాస్తును స్వీకరించి కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా సైతం కేసు నమోదు చేస్తామన్నారు. మృతురాలికి అండగా ఎంఐఎం పార్టీకి సంబంధించిన నాయకులు, ఇద్దరు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తరలివచ్చారు.

# సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

**● మెచ్చిన మహానేత, భారతరత్న అంబేద్కర్... ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్,ఏప్రిల్14(పీసీడబ్ల్యూ న్యూస్):** సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ,ప్రపంచం మెచ్చిన మహానేత, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్‌కేవలం ఒక గొప్ప నాయకుడు మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చిన మహోన్నత సంఘసంస్కర్త అని కొనియాడారు. అంబేద్కర్ చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలను, కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ విద్యనే ఆయుధంగా చేసుకుని ప్రపంచంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించి, మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపకర్తగా నిలిచి "భారత రాజ్యాంగ పితామహుడు" అయ్యారని తెలిపారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం నెలకొల్పి, ప్రజలను చైతన్య పరిచారన్నారు. అంబేద్కర్ కులవ్యవస్థను వ్యతిరేకిస్తూ, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన పోరాడారని, మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవన్నారు. భారత దేశం ప్రజాస్వామ్యంగా అభివృద్ధి చెందడానికి అంబేద్కర్ చేసిన కృషి అమూల్యం అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మోదీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా కట్టుబడి పని చేస్తోందన్నారు. ఆ దిశలోనే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సిద్ధమైందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను అనుసరిస్తుంది కేవలం బిజెపి యే అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూసమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగాభారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా తరపున ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**అంటరానితనం, కుల వివక్షత లేని సమాజం కోసం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గారి ఆశయాలు కొనసాగించాలి.**

**యువతి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,**

**భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి,**

**కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి,**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్14(పి.సి.డబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని కోర్టు సెంటర్లో భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అనంతరం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కుల సంఘాల ప్రతినిధులు జిల్లాలోని ప్రజలు అన్ని విభాగాల సిబ్బంది తో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రస్తుత యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కలుగునంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని ఆయన చూపిన అంటరానితనం, కుల వివక్షత తదితర అంశాలపై ఇప్పటికీ చేస్తున్న కృషి ఆయన చలివే అని అన్నారు, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి






ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అత్యంత ముఖ్యమైన పథకాలు అంశాలను చేరవేస్తూ అవగాహన కల్పిస్తుందని అన్నారు రోడ్, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ నిర్మూలన, వైద్య శిబిరాలు, తదితర ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పథకాలను అమలు చేస్తుందన్నారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం అని రాజ్యాంగం ద్వారా ఏర్పడిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నతమైన స్థానంలో ఉన్నటువంటి యూపీఎస్సీ రాజ్యాంగం ద్వారానే ఏర్పడిందని, అట్టి సంస్థ ద్వారా దేశంలోనే అత్యున్నత సర్వీసులలో ఉత్తీర్ణత పొంది ప్రజలకు సేవ చేయడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు. మహిళలు అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కచ్చితంగా ఉండాలనే అంబేద్కర్ గారి ఆలోచన రాజ్యాంగం ద్వారా అమలు జరిగిందని గుర్తుకు చేశారు, కొన్నిచోట్ల గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత నిర్మూలనకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు లోకల్ బాడీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. కోర్ట్ సెంటర్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పాటల ద్వారా అందరిని ఆకట్టుకున్నారు. ఈ సభలో పాల్గొన్న వివిధ కుల సంఘాల ప్రతినిధులు మహిళా ప్రతినిధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తమ సందేశాలను సూచనలను, సలహాలను అందించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

**పేద పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రభుత్వం**

**200 కోట్లతో చెన్నూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం**

**విద్యతోనే పేదల అభివృద్ధి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కల్లూరు, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన కార్యక్రమంను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా జరిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం చెన్నూర్ గ్రామ ఉపసర్పంచ్ నలజాల కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథులను సభ వేదికపై ప్రేమపూర్వకంగా సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, చిత్తశుద్ధితో పనులను పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కల్లూరు మండలం లో సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో 2560 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి పేదవాని పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పేదలకు సన్నబియ్యం వంటి పథకాలు అందిస్తున్నామని



వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఇళ్లు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, పేదల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలోని 75 నియోజకవర్గాల్లో ఇలాంటి స్కూళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి వేగంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వైద్య రంగంలో కూడా భారీగా పెట్టుబడులు పెట్టి హాస్పిటల్స్‌ను పూర్తి చేస్తున్నామని, సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు పెద్ద ఆసుపత్రులను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా కింద 12 వేల రూపాయలు, ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి వివరించారు. 25 లక్షల మంది రైతులకు 20,654 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని



చెప్పారు. గత ప్రభుత్వం ఆపివేసిన నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని, రోడ్ల అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. చెన్నూరు గ్రామంలోని ఈ యంగ్ ఇండియా స్కూల్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. స్కూల్‌కు అవసరమైన రహదారులు కూడా భూదాతల సహకారంతో త్వరగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ఈ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సబ్ కలెక్టర్ అజయ్, కల్లూరు ఏసిపి వసుంధర, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కే వెంకటేశ్వర్లు (కె.వి) సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు

## శ్రీనగర్ గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం...



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ములుగు జిల్లా పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై చంద్రశేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు దారితీస్తుందని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మహమ్మద్ గౌస్‌పల్లిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ములుగు జిల్లా పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై చంద్రశేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు దారితీస్తుందని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఆర్‌జికే అంబెడ్కర్ సెంటర్లో ఘనంగా అంబెడ్కర్ జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిథిలు బాబు మోహన్ ప్రముఖ సినీ నటుడు, వసుమతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్ సీఐ, కీసర, పిఎస్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ దమ్మాయి గూడ డివిజన్ లోని అర్జీకే అంబెడ్కర్ సెంటర్లో అంబెడ్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్,, బి, ఆర్, అంబెడ్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబెడ్కర్, జాగ్జీవన్ రాం లకు ఘనంగా భారీ గజ మల లు వేసి నివాళులు అర్పించారు ముఖ్య అతిథి బాబూమోహన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ వ్యక్తిగత జీవితం ఒక కన్నీటి కావ్యం. ఆరేళ్ల పసిప్రాయంలోనే తల్లి ఛాయను కోల్పోయారు. యవ్వనంలో తండ్రిని, ఆపై అన్నను, రెండో తల్లిని వరుసగా కోల్పోతూ వచ్చారు. ఒక సామాన్య మానవుడైతే ఈ వరుస మరణాల ధాటికి కుంగిపోయి, ఏదో ఒక మూల విధిని నిందిస్తూ ఉండిపోయేవాడు. కానీ అంబేద్కర్ భిన్నమైన వ్యక్తి. తన కళ్ళ ముందే తన నలుగురు బిడ్డలు వైద్యం అందక, పేదరికంలో అల్లాడి మరణిస్తుంటే ఆ తండ్రి గుండె ఎంతగా రగిలిపోయి ఉంటుంది? 36 ఏళ్లకే తన నీడగా నిలిచిన భార్య రమాబాయిని కోల్పోయినప్పుడు ఆయన ఎంతటి ఏకాకి అయ్యారు కానీ, ఆయన తన వ్యక్తిగత దుఃఖాన్ని సామాజిక ఆవేదనగా మార్చుకున్నారు. తన బిడ్డలు చనిపోయినా,



ఈ దేశంలోని కోట్లాది మంది అణగారిన బిడ్డలకు 'రాజ్యాంగం' అనే రక్షణ కవచాన్ని అందించిన గొప్ప జ్ఞాన మూర్తి అని అన్నారు. మరో అతిథి వసుపతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్ మాజీ చైర్మన్ దమ్మాయి గూడ మున్సిపల్ వచ్చి మహా నాయకులు డాక్టర్,, బి, ఆర్, అంబెడ్కర్, డాక్టర్, బాబు జగజీవ్ రామ్ గురించి మాట్లాడుతూ అంబెడ్కర్ జయంతి కి నన్ను ఆహ్వానించి ఆయనకు పూల దండ వేసే అరుదైన అవకాశం ఇచ్చినదుకు అంబెడ్కర్ సంఘానికి ధన్యవాదములు చెప్పుతూ అంబెడ్కర్ గురించి పుట్టిన క్షణం నుంచి తుదిశ్వాస విడిచే వరకు ఆయన జీవితం ఒక నిరంతర యుద్ధం. అది కేవలం ఆకలి మీదో, అంటరానితనం మీదో చేసిన యుద్ధం మాత్రమే కాదు. తన చుట్టూ ఉన్న ఆత్మీయుల మరణాలు గుండెను పిండేస్తున్నా, దేశం కోసం తన మేధస్సును ధారపోసిన ఒక అలుపెరుగని మహా యజ్ఞం చేసిన మహాయోడు అంబెడ్కర్ అన్నారు. మరో అతిధి కీసర సీ ఐ మాట్లాడుతూ రాజ్యాంగమే మన ఊపిరి ఒక్కసారి ఆలోచించండి.. ఒకవేళ అంబేద్కర్ తన వ్యక్తిగత నష్టాలకు కుంగిపోయి విశ్రమించి ఉంటే, నేడు భారత సమాజ ముఖచిత్రం ఎలా ఉండేది? అగ్రవర్ణాల అహంకారం ముందు అణగారిన వర్గాలు నేటికీ మోకరిల్లాల్సి వచ్చేది కాదా, మహిళలకు ఆస్తి హక్కు, చదువుకునే హక్కు దక్కేవా ఓటు అనే వజ్రాయుధం మన చేతికి వచ్చేదా, ఆయన పడిన ప్రతి కన్నీటి చుక్కా. నేడు మన కళ్లలో వెలుగుగా మారింది. అని చెప్పుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు తెలియచేసి వారితో ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమం లో అంబెడ్కర్ సంఘం తో పాటు ప్రజలు పాల్గొని అంబెడ్కర్ జయంతి నీ విజయవంతం చేశారు.

# భట్రాజు సంఘ ఎన్నికలపై కీర్తి సంతోష్ రాజ్ ఫైర్
# నియమాల ఉల్లంఘనపై ఆగ్రహం

**• సభ్యత్వ నమోదు లేకుండా జిల్లాల ఎన్నికలు ఎలా? • బైలా నిబంధనలపై అనుమానాలు వ్యక్తం చేసిన నాయకులు • ఆధార్‌తో గుర్తింపు సరిపోతుందా? పారదర్శకత ఎక్కడ?**

**• రాజకీయ ప్రభావం పెరిగిందా కుల సంఘాల్లో? • రాష్ట్ర కమిటీ మౌనం ఎందుకు?**



**హైదరాబాద్ ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర భట్రాజు సంఘ ఎన్నికలు జిల్లాల వారీగా కొనసాగుతున్న నేపథ్యంలో, సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలను నిర్వహించడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సంఘం విధానాలపై సీనియర్ జర్నలిస్టు కీర్తి సంతోష్ రాజ్ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ముందుగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాల్సి ఉండగా, ఆ ప్రక్రియ లేకుండానే ఎన్నికలు నిర్వహించడం ఎంతవరకు సముచితం అని ఆయన ప్రశ్నించారు. సభ్యత్వం నమోదు లేకపోతే ఎన్నికల్లో పాల్గొనేవారు నిజంగా సంఘానికి చెందిన వారేనా అనే సందేహం తలెత్తుతుందని పేర్కొన్నారు. ఎవరికి తోచినట్టు వారు ఎన్నికలు నిర్వహిస్తే, ఎన్నికల ప్రక్రియకు అర్థం ఏమిటి?" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత అనుబంధాలు, వాడు నా వాడు వీడు నా వాడు' అనే ధోరణితో కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల కుల సంఘాలు రాజకీయ వేదికలుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ వన్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు ఇతర జిల్లాల్లోనూ పునరావృత మవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆధార్ కార్డు ఆధారంగా సభ్యత్వాన్ని గుర్తిస్తున్నామని చెప్పడం సరైన విధానం కాదని, సరైన ధృవీకరణ లేకుండా కమిటీలను ప్రకటించడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు. బైలా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగాలని, ఆ విధంగా జరగని ఎన్నికలు చెల్లవని స్పష్టం చేశారు. కనీసం ఈ దశలో అయినా సభ్యత్వ నమోదు పూర్తి చేసి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీని కోరారు. రాష్ట్ర స్థాయి నాయకత్వం సమస్యలపై స్పందించకపోవడం పట్ల కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంఘంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. సభ్యత్వం లేకుండా ఎన్నికలు నిర్వహించడం కంటే, నియమ నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించడం ద్వారానే సంఘంపై విశ్వాసం నిలబడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






**కరీంనగర్,ఏప్రిల్14(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఒక దార్శనిక నాయకుడు, ప్రముఖ సామాజిక సంస్కర్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా సహసంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ, తీవ్ర కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ డా. బి.ఆర్. అంబేద్కర్ తన అద్భుతమైన విద్యా ప్రతిభతో అన్ని అడ్డంకులను అధిగమించి భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా నిలిచారని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రసిద్ధ నినాదం "చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి" సమాజ మార్పుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. దేశ అత్యున్నత చట్టమైన రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్ర వల్లే అంబేద్కర్‌ను రాజ్యాంగ పితామహుడిగా గౌరవిస్తున్నామని అన్నారు. అలాగే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతిపాదించిన అంబేద్కర్ ఆలోచనలు నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. అనంతరం ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుచందర్, విభాగ్ ప్రచార ప్రముఖ్ శంకరయ్య, మండల కార్యవాహ కామారపు ప్రసాద్ తదితరులు, స్వయంసేవకులు పాల్గొన్నారు. అలాగే మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్లోని కేశవ నిలయంలో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. సమితి ప్రధాన కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు ఎల్లంకి జలపతిరావు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# వెంకటేట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ ఎన్నిక

**ఎన్నికల నిర్వహించాలి కాలనీవాసుల డిమాండ్**

**సంతకాల సేకరణలో భారీగా**

**కాలనీవాసుల భాగస్వామ్యం**

**ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను నిర్వహించాలి**

**సొంత ఇంటి సభ్యుడికి సభ్యత్వం**

**ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి**

**రాజకీయాలకతీతంగా కాలనీ ఎన్నికలు నిర్వహించాలి**






**ఉప్పల్ ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించాలని వెంకట్ రెడ్డి నగర్ బస్టాండు ప్రాంగణంలో నల్ల పోచమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీవాసులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులను నియమించారు. జి. శంకరయ్య గౌడ్, బిల్లా కంటి యాదయ్య, బాణాల నారాయణ, బుచ్చిరెడ్డి, భూపాల్ రెడ్డి, కనకయ్య,వి. వెంకన్న, గడ్డం నరసింహ, పి, సోమయ్య గౌడ్, గజ్జల మల్లయ్య, సోమశేఖర్ గౌడ్, ఎన్ శ్రీనివాస్ చారి, పాల నరసింహ, సలీం, జి, యాదమ్మ ను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని ఎన్నికల్లో నిలబడే వారు రాజకీయాలకి అతీతంగా నిలబడాలని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు ఎవరైనా పోటీ చేయవచ్చని విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ కాలనీవాసులు ఆకారపురం అరుణ్ పటేల్, యాకాంత్, టిల్లు, బిళ్ళ కంటి చిన్న, హరీష్ చారి, సలీం,రఘు, శంకర్, వినోద్, శివకుమార్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైతన్య భూమి ప్రాంగణంలో రాజ్యాంగ శిల్పి జయంతి ఉత్సవాలు

**• అయన గురువు మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహ ఆవిష్కరణ**

**• జ్ఞానం అంటేనే బాబా సాహెబ్**

**• ముఖ్య అతిథి ఈగ శ్వేత రాజు ముదిరాజ్ డైరెక్టర్ మేడ్చల్ మార్కెట్ యార్డ్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ దమ్మాయి గూడ డివిజన్ లోని రాజీవ్ గృహ కల్ప మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మానవ హక్కుల యోధుడు డాక్టర్,, బి, ఆర్, అంబెడ్కర్ 135 వ జయంతి మరియు అయన గురువు మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహ ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా వచ్చిన ఈగ శ్వేత రాజు ముదిరాజ్ డైరెక్టర్ మేడ్చల్ మార్కెట్ యార్డ్ నీలి రంగు రబ్బన్ కట్ చేసి పూలే, బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహలకు పూల మాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసంఘసంస్కర్తగా, సామాజిక సంస్కరణకు మార్గదర్శకుడు, దేశానికి అక్షరాన్ని పరిచయం చేసి మా ముంగిట ఆత్మలాగా నిలిచి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన, సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాతదేశంలో స్త్రీలందరికీ విద్య దక్కాలని తన భార్యనే ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అలాంటి మహా నీయుడిని గురువుగా ప్రకటించుక్కున బాబా సాహెబ్ అంబెడ్కర్ గురించి నేను ఎంత చెప్పిన తక్కువ ఐతుంది అని చెప్పుతూ మాల సంక్షేమ సంఘం నికి ధన్యవాదములు అని చెప్పారు. ఈ కార్యక్రమలో మాల సంక్షేమ సంఘం తో పాటు కాలనీ ప్రజలు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు..

**రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. అంబేడ్కర్ బాటలో నడుస్తామని వెల్లడి**

**అంబేడ్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న రేవంత్ సర్కార్..డిసిసి చీఫ్ మేడిపల్లి సత్యం**







**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతరత్న, రాజ్యాంగ పితామహులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నివాళులర్పించడం జరిగింది. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు జిల్లా కాంగ్రెస్ ఎస్.సి. సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం హాజరై సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, రాష్ట్ర ఆర్టిఏ మెంబర్ నవీన్, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ లతో పాటు పలువురు ముఖ్యనేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు. కార్యమానంతరం మేడిపల్లి సత్యం జయంతి కార్యక్రమానికి హాజరైన ప్రజలతో కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా మరి ముఖ్యంగా మహిళల కోసం కార్మికుల కోసం అనేక రకాలుగా పోరాడినటువంటి గొప్ప మహనీయులు. చిన్నతనంలో ఎన్నో వివక్షలను అసమానతలను ఎదుర్కొని ఒక్కొక్కటిగా వాటన్నింటినీ ఎదుర్కొంటూ లండన్ లో అమెరికాలో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి ఆరోజు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఆ దేశాలు కోట్లు ఆఫర్ చేసినప్పటికీ నా దేశానికి నా జాతికి సేవ చేయాలని చెప్పి తిరిగి భారతదేశం వచ్చి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఇక్కడ ఉన్న అనగారిన వర్గాల, కార్మికుల, మహిళల హక్కుల కోసం, ప్రతి ఒక్కరి కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. ముఖ్యంగా దళితులంతా దళితులు గాని ఇతర వర్గాలు గాని అంబేద్కర్ ఏ విధంగా ఉన్నత విద్యను అభ్యసించినారో ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఈ దేశ అభ్యున్నతి కోసం పోరాడాలని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అంబేద్కర్ అడుగుజాడల్లో వారి ఆలోచన విధానంతో సామాజిక న్యాయం, సమానత్వం దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు నాయకులు ఎండి తాజ్, మల్లికార్జున రాజేందర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మడుపుమోహన్, ముత్యం శంకర్ గౌడ్, వరాల నర్సింగం, ఆకుల నరసయ్య, పర్వత మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి,వెన్న రాజమల్లయ్య,గడ్డం విలాస్ రెడ్డి, విక్రమ్ సికిందర్, పడాల అజయ్ గౌడ్, అన్నమనేని నరసింహారావు, బొబ్బిలి విక్టర్,భాకరాప్ శివయ్య, కల్వల రామచందర్ , దిండిగాల మధు, అహమ్మద్ అలీ, కామ్ రెడ్డి రామ్ రెడ్డి ,బత్తిని చంద్రయ్య గౌడ్, వీర దేవేందర్, సరిల్లరతన్ రాజు, ముక్క భాస్కర్, లైక్, కరీం, నాగుల సతీష్, ఊకంటి రవీందర్ రెడ్డి, కోడూరు రవీందర్ గౌడ్, జీడి రమేష్, అమీర్, తోట అంజయ్య, వసీం, నూనె గోపాల్ రెడ్డి, అస్తపురం తిరుమల, చింతల్ కిషన్, జొన్నల రమేష్, కాంపల్లి కీర్తి కుమార్, నవీన్ యాదవ్, పిట్టల రవి, ఇమ్రాన్, కిషన్ రెడ్డి, సుధాకర్ నాయక్, పాల్గొన్నారు.

# మహిళా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం



**గంగాధర ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలోని వెదిరా ఎక్స్ రోడ్ వద్ద కరీంనగర్ కు చెందిన కాసిన గొట్టి భారతి అనే మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈ సమాచారం అందుకున్న వెంటనే రామడుగు ఎస్ఐ రాజు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మహిళలు వెంటనే కరీంనగర్ ఆసుపత్రి తరలించారు. గాయపడిన మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధన బీఎస్పీతోనే సాధ్యం!

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్**

**కాన్షీరాం,మాయావతిలే బాబా సాహెబ్ వారసులు**

**రేవంత్, కేసీఆర్ డ్రామాలతో ప్రజలకు అన్యాయం**

**వరంగల్ అభివృద్ధిని అన్ని పార్టీలు విస్మరించాయి.**

**హనుమకొండ కేడీసీ గ్రౌండ్‌లో బహుజన ఓరుగల్లు-పోరు గర్జన పేరుతో బీఎస్పీ భారీ బహిరంగ సభ**

**ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్**





**హనుమకొండ,ఏప్రిల్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, ఆయన అందించిన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ స్పష్టం చేశారు. మంగళవారం రోజున హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కాలేజీ (కేడీసీ) మైదానంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు: **అంబేద్కర్ వారసత్వం - బీఎస్పీ నిబద్ధత:** దేశ ప్రజలకు రిజర్వేషన్లు, ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన మరణానంతరం ఆ ఆశయాలను మాన్యశ్రీ కాన్షీరాం, బెహన్ మాయావతి మాత్రమే ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. "స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ" అంటే అది కేవలం అంబేద్కర్ విగ్రహం మాత్రమేనని,మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పటేల్ విగ్రహం అసమానతలకు ప్రతీక అని విమర్శించారు.దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 2011 లోనే లోనే మాయావతి గారు అప్పటి ప్రధానికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.**ప్రభుత్వాలపై విమర్శలు:** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములను గుంజుకుంటోందని మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం,వెలుగుమట్ల పేరుతో పేదల ఇళ్లను కూల్చడం అన్యాయమన్నారు.కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేశారని, ఇప్పుడు రేవంత్ - కేసీఆర్ ఒకరినొకరు తిట్టుకుంటూ కాలక్షేపం చేస్తూ ప్రజలను విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.**వరంగల్ అభివృద్ధిపై నిర్లక్ష్యం:** హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరం వరంగల్‌ను అన్ని పార్టీలు మోసం చేశాయని ఇబ్రాం శేఖర్ విమర్శించారు. **ఎయిర్‌పోర్ట్:భూసేకరణ పూర్తయినా పనులు ఎందుకు ప్రారంభించడం లేదు? ఉద్యోగ అవకాశాలు:** కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీలకే ఉద్యోగాలు ఇవ్వాలి. **వైద్య రంగం:** ఉత్తర తెలంగాణకు దిక్కైన ఎంజీఎం ఆస్పత్రి పరిస్థితి దారుణంగా ఉంది. ఆరోగ్య శాఖ మంత్రి రెండేళ్లుగా ఇక్కడికి రాకపోవడం సిగ్గుచేటు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి.**విద్యా రంగం:** కాకతీయ యూనివర్సిటీని ప్రభుత్వం విస్మరించింది. హాస్టళ్లలో కనీస వసతులు లేవు, మెస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.**డిమాండ్లు:** వరంగల్ ఓఆర్ఆర్,గ్రీన్ ఫీల్డ్ హైవే భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి,పేదలకు దేవాదాయ భూములను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి బీఎస్పీ జోన్ 2 చీఫ్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు,పార్లమెంట్ ఇంచార్జిలు వైనాల కార్తీక్, వారికిల్ల మల్లేష్, కాదాసి రవీందర్, తాండ్ర వెంకటేశ్వర్లు, శ్వేత ఇందిర, కర్రి కృష్ణ, ఉపేందర్ సాహు, ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్యాంక్ బండ్‌పై అంబేద్కర్ జయంతి

**సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నివాళి**

**అంబేద్కర్ ఆదర్శాలు రేవంత్ పాలనలో జీవం పోసుకుంటున్నాయి: ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**'విద్యతోనే దళితుల అభ్యున్నతి: టీపీసీసీ ఎస్సీ సెల్ చీఫ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**





**హైదరాబాద్ ఏప్రిల్ 14(పిసి డబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ...లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మనం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భంలో మన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఇక్కడ నిలబడి ఉండటం నా జీవితంలో ఎంతో గర్వకరమైన క్షణం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు... ఆయన ఒక విప్లవం! ఆయన ఒక ఆలోచనా ధార! భారతదేశానికి సమతా, స్వాతంత్ర్యం, సమానత్వం అనే మూడు స్తంభాలను నిర్మించిన మహానుభావుడు. 'విద్య, సంఘటన, సంఘర్షణ' అనే ఆయుధాలతో ప్రతి దళితుడికి, ప్రతి బహుజనుడికి ఆయన మార్గం చూపారు. ఈరోజు తెలంగాణలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంబేద్కర్ ఆదర్శాలు జీవం పోసుకుంటున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం ప్రత్యేక పథకాలు, ఉద్యోగ అవకాశాలు, విద్యా సౌకర్యాలు, భూమి పంపిణీ ఇవన్నీ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నాయి. మానకొండూర్ నియోజకవర్గంలో ఎస్సీ సమాజం అభ్యున్నతి కోసం నేను నిరంతరం కృషి చేస్తున్నాను. టీపీసీసీ ఎస్సీ సెల్ ద్వారా ప్రతి దళిత యువకుడికి, యువతికి విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కల్పించడమే మా లక్ష్యం. అంబేద్కర్ చెప్పినట్లు 'నేను జీవించి ఉన్నంత కాలం దళితుల హక్కుల కోసం పోరాడతాను. నేను చనిపోయినా నా ఆదర్శాలు ఆ పోరాటాన్ని కొనసాగించాలి.' మనం అందరం కలిసి అంబేద్కర్ ఆదర్శాలను జీవితంలో అమలు చేద్దాం. ఈ జయంతి కేవలం జ్ఞాపకం కాకుండా, ప్రతిజ్ఞగా మారాలి" అని పిలుపునిచ్చారు.

# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సెన్సార్ బోర్డు సభ్యులుగా మెరుగు మధు నియామకం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా , ఏప్రిల్ 14(పిసీడబ్ల్యూ న్యూస్ ):** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయానికి అడ్వైజరీ ప్యానెల్ సభ్యులుగా భువనగిరికి చెందిన మెరుగు మధును నియమిస్తూ సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డా. రాహుల్ గోవిల్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ నం. ఎం-11019/1/2025- డిఓ(ఎఫ్ సి) ద్వారా ఈ నియామకం జరిగినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నియామకం మూడు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అడ్వైజరీ ప్యానెల్ సభ్యులకు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనలు, బయోడేటా ఫారమ్ తదితర వివరాలు కూడా అందజేశారు. ఈ నియామకం సినీ రంగానికి సంబంధించి ముఖ్య బాధ్యతగా భావిస్తూ ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మెరుగు మధు మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవాస్ఫూర్తికి చిరస్మరణీయ నివాళి

**రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిసి ఒక బ్రాండ్**

**వివిసి గ్రూప్ ఛైర్మన్, ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్**

**ఘనంగా వంకాయలపాటి వీరయ్య చౌదరి 27వ వర్ధంతి**

**సేవా కార్యక్రమాల జోరు**

**చలివేంద్రం ప్రారంభం, గాయపడిన ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా**









**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వ్యాపార రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ, విశిష్ట సేవలు అందించి, వేలాది మందికి ఉపాధి చూపడంతో పాటు ఆదర్శంగా నిలిచిన తన తండ్రి దివంగత వ్యాపారి వంకాయలపాటి వీరయ్య చౌదరి సేవాస్ఫూర్తికి చిరస్మరణీయ నివాళి అంటూ వివిసి గ్రూప్ ఛైర్మన్, ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం వివిసి గార్డెన్‌లో వివిసి గ్రూప్ వ్యవస్థాపకులు దివంగత వంకాయలపాటి వీరయ్య చౌదరి 27వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవాస్ఫూర్తిని స్మరించుకుంటూ సంస్థ ఆధ్వర్యంలో పలు మానవీయ సేవా కార్యక్రమాలు చేపట్టడం హృదయాలను హత్తుకుంది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, "మా తండ్రి 1986లో చిన్నస్థాయిలో ఆటోమొబైల్ ఇండస్ట్రీ, అదేవిధంగా టూ వీలర్ నుండి మొదలై టాటా, మహేంద్ర కంపెనీల సహకారంతో సంస్థ నేడు వేలాది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరడం చాలా గర్వకారణం అన్నారు. వ్యాపార రంగంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిసి ఒక బ్రాండ్ అని అన్నారు. ప్రతి ఉద్యోగి కృషే ఈ విజయానికి మూలం అని పేర్కొన్నారు. వైరా రోడ్‌లోని వివిసి కాంప్లెక్స్ వద్ద ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా చలివేంద్రాన్ని ప్రారంభించి, ఎండ తీవ్రతలో అలమటిస్తున్న ప్రజలకు చల్లటి మంచినీటిని అందిస్తున్నారన్నారు. అదేవిధంగా, ఇటీవల ప్రమాదంలో గాయపడిన సంస్థ ఉద్యోగి ఎస్.కె ఇమ్రాన్ కుటుంబానికి వివిసి ట్రస్ట్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించడం ద్వారా సంస్థ తన మానవత్వాన్ని చాటుకుంది. ఉద్యోగి కష్టసుఖాల్లో అండగా నిలవడం సంస్థకు ఉన్న విలువలను ప్రతిబింబించింది. ఉద్యోగులు తమ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సంస్థ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు. వివిసి ట్రస్ట్ ద్వారా గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, వసతి, భోజన సౌకర్యాలతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదనంగా, తక్కువ ధరకే జనరిక్ మందులు అందించడంతో పాటు త్వరలో డాక్టర్ తో డయాగ్నస్టిక్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. 25 సంవత్సరాల ప్రస్థానంలో వివిసి పెట్టిన ప్రతి వ్యాపారం విజయవంతం అయ్యిందన్నారు. వివిసి ఉద్యోగుల సంక్షేమంకోసం కోటి రూపాయల నిధిని ఏర్పాటు చేశామని తెలిపారు. 25 సంవత్సరాలుగా తమ సంస్థలో నిర్విరామంగా పని చేస్తూ సేవలందిస్తున్న బాబురావు, వెంకన్న, బాలాజీ, లక్ష్మారెడ్డి, పాష తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వికాస్ చౌదరి, వీరేన్ చౌదరి, విక్రమాదిత్య చౌదరి, విశాల్ చౌదరి, ఛైర్మన్ వంకాయలపాటి ద్రౌపతి, డాక్టర్ అనురాధ దేవి, డాక్టర్ వాసు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. మొత్తం మీద, వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు ఆయన ఆశయాలను నిలబెట్టడమే కాకుండా సమాజానికి సేవ చేయాలనే తపనను మరోసారి గుర్తుచేశాయి.

